ప్రజాశక్తి
శనివారం 10 జూన్ 2023
శ్రీ సత్యసాయి

పంటపొలాల్లో ఎలుగుబంటి

మహిళపై ఎలుగుబంటి దాడి

ప్రజాశక్తి ఆత్మకూరు

మండల పరిధిలోని బి.యాలేరు గ్రామసమీపంలో శుక్రవారం ఉదయం గ్రామానికి చెందిన మహిళపై దాడి చేసింది. ఈ దాడిలో మహిళ కంటికి గాయమైంది. ఆమెను చికిత్స నిమిత్తం అనంతపురం ఆసుపత్రికి తరలించారు. గ్రామానికి చెందిన నల్లక్క అనే మహిళ శుక్రవారం ఉదయం పొలం పనుల్లోకి వెళుతున్న సమయంలో ముళ్లపొదల్లో దాగి ఉన్న ఎలుగుబంటి ఒక్కసారిగా మహిళవైపు వచ్చింది. అది చూసిన ఆమె గట్టిగా కేకలు వేసింది. ఆ సమయంలో బెదిరిన ఎలుగుబంటి మహిళపై దాడి చేసింది. ఈసందర్భంగా నల్లక్క వేసిన కేకలకు అటువైపు వెళుతున్న వారు గట్టిగా కేకలు వేసుకుంటూ ఘటనాస్థలం వద్దకు వచ్చారు. జనాన్ని చూసిన ఎలుగుబంటి పారిపోయింది. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు, పోలీసులు ఘటనాస్థలానికి వచ్చి ముళ్లపొదల్లో ఉన్న ఎలుగుబంటిని లోకి వెళ్లిన సమయంలో ముళ్లపొదల్లో దాగివున్న ఎలుగుబంటి ఒక్కసారిగా వలల సాయంలో బంధించారు. ఎలుగుబంటి దాడిలో గాయపడిన నల్లక్కను చికిత్స నిమిత్తం అనంతపురం ఆసుపత్రికి తరలించారు.

చెప్పిందే ధర.. ఇచ్చిందే మందు...

- బ్రాండెడ్ తరహాలో జనరిక్ మందుల విక్రయాలు
- పేట్రేగిన మెడికల్ మాఫియా
- పట్టించుకోని డ్రగ్ ఇన్‌స్పెక్టర్

మెడికల్ షాపు నిర్వాహకులు చెప్పిందే ధర...ఇచ్చిందే మందు. రోగులు ధరలను అడగరు. మందు ఏది ఇచ్చారని అడగరు. కొనుగోలు చేసిన మందులకు షాపు నిర్వాహకులు బిల్లులు ఇవ్వరు. తక్కువ ధరలో లభిస్తున్న జనరిక్ మందులను మెడికల్ షాపుల వారు వాటికి మూడు రెట్లు అదనంగా విక్రయిస్తు ప్రజలను అందినకాడికి దోచుకుంటున్నారు. సాధారణంగా మందులపై ఉండే గరిష్ట చిల్లర ధర (ఎంఆర్‌పి)ని చూపిస్తూ రూ.30 ఉండే మందును రూ.125కి అమ్మకాలు సాగిస్తున్నారు. అతి చౌకగా లభించే జనరిక్ మందులను కూడా బ్రాండెడ్ కంపెనీల మందుల తరహాలో ఎంఆర్‌పి ధరలకు అమ్మకాలు సాగిస్తున్నారు. మందులను ఎన్ఆర్‌పి కంటే ఎక్కువ ధరకు అమ్మకూడదన్న నిబంధనలను తమకు అనుకూలంగా మలుచుకుంటూ విక్రయాలు చేస్తున్నారు.

ప్రజాశక్తి-హిందూపురం

కోవిడ్ అనంతరం ఎక్కువమంది అనారోగ్యాల కారణంగా అధికంగా మందులు వాడాల్సి వస్తోంది. ప్రతి ఇంట్లో ఒక్కరైనా నిత్యం మందులు వాడాల్సిన పరిస్థితి. కాస్త అవగాహన ఉన్నవారు తక్కువ ధరలో లభ్యమయ్యే మందుల కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. మందుల పట్ల అవగాహన లేని వారు మెడికల్ షాపులో బ్రాండెండ్ మందులను కొనుగోలు చేస్తున్నారు. కొన్ని మెడికల్ షాపులు తక్కువ ధరకు జనరిక్ మందులు తెచ్చి వాటినే బ్రాండెడ్ మందుల తరహాలో ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. ఉదాహరణకు సిప్లా కంపెనీకి చెందిన పాంటోసి డిఎస్ఆర్ క్యాప్యూల్స్‌ను గ్యాస్ సమస్య ఉన్న వారు రోజు వారీగా పరగడుపున వాడతారు. ఇవి జనరిక్ మెడికల్ షాపుల్లో లభిస్తున్నాయి. 10 క్యాప్యూల్స్ జనరిక్ మెడికల్ షాపులో రూ. 46కే అమ్ముతున్నారు. కానీ ఆ మాత్రల స్ట్రిప్‌పై ఎంఆర్‌పి ధర రూ.125 ఉంటుంది. దీన్ని ఒక్కొక్క మెడికల్ షాపులో ఒక్కో రేటుపై రూ. 100 లేదా రూ.88కు విక్రయిస్తున్నారు. కొనుగోలుదారుడు దానిపై ఉన్న ఎమ్ఆర్‌పిని చూసి తక్కువకే ఇచ్చినట్లు భావిస్తున్నాడు. అసలు ధర కన్నా మూడు రెట్లు అదనంగా ధర నిర్ణయించి అమ్మకాలు జరుపుతున్నారు. జనరిక్ మందులు వచ్చి 20 ఏళ్లు అవుతున్నా అత్యధికులకు ఈ మందుల గురించి తగిన అవగాహన లేదు. పట్టణాల్లో కొన్ని ప్రాంతాల్లో జనరిక్ మెడికల్ షాపులు ఉన్నా ప్రజలకు వీటి గురించి తెలియదు. పట్టణాల్లో ఉన్న పెద్ద షాపుల వారు కూడా జనరిక్ మందులను ఎక్కువ ధరలకు అమ్మకాలు సాగిస్తూ ప్రజలను దోచుకుంటున్నారు.

జనరిక్ మందు అంటే..

ఒక కొత్త మందును కనుగొనడానికి ఫార్మా కంపెనీలు అనేక పరిశోధనలు, పరీక్షలు చేసి మందును మార్కెట్లోకి తెస్తాయి. అందుకు ప్రతిఫలంగా ఆ మందు తయారీపై ఆ కంపెనీకి కొంత కాలం పాటు (20సంవత్సరాల వరకు) పేటెంట్ హక్కులు ఉంటాయి. అలా తయారు చేసిన మందులను బ్రాండెడ్ డ్రగ్స్ లేదా స్టాండర్డ్ డ్రగ్స్ అంటారు. ఆ మందు తయారీ ఫార్ములా తెలిసిన ఏ ఫార్మా కంపెనీ అయినా సరే పెటెంట్ పొందిన కంపెనీ అనుమతి లేకుండా ఆ మందు తయారు చేయకూడదు. అలా పేటెంట్‌లో ఉన్న మందులను ఇతరులు ఎవరైనా తయారు చేసి అమ్మరాదు. అందువల్ల 20 సంవత్సరాల పాటు ఆ మందుపై దానిని తయారు చేసిన కంపెనీకి పేటెంట్ హక్కులు కల్పించి పెట్టుబడి సొమ్మును రాబట్టుకోడానికి ప్రభుత్వం అవకాశం కల్పిస్తుంది. ఏదైనా ఒక మందు మొట్టమొదటి తయారు చేసిన కంపెనీ పేటెంట్ కాలం ముగిసిన తర్వాత అదే ఫార్ములాతో అదే మందును ఏ కంపెనీ అయినా తయారు చేసి మార్కెట్‌లోకి విడుదల చేయొచ్చు. అలా తయారు చేసిన మందులను జనరిక్ మందులు అంటారు. జనరిక్ మందు తయారు చేయటానికి ఫార్మా కంపెనీలు ఎటువంటి పరిశోధనలు గానీ, క్లినికల్ ట్రయల్స్ గానీ జరపవలసిన అవసరం ఉండదు. అందువల్ల జనరిక్ మందుల ధరలు బ్రాండెడ్ మందుల ధరలతో పోలిస్తే 30 నుంచి 80 శాతం తక్కువ ధరలలో లభిస్తాయి. వీటిపై ముద్రించి ఉండే ఎన్ఆర్‌పి కంటే చాలా తక్కువ ధరకే లభిస్తాయి. కాని వాటి ధర వాస్తవానికి చాలా తక్కువగా ఉన్నప్పటికీ వాటి మీద మీద ముద్రించబడిన ధర చాలా ఎక్కువగా ఉంటుంది. దీన్ని మెడికల్ షాపుల వారు తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు. కొనుగోలుదారుడు అడిగితే కొంచెం ధర తగ్గిస్తున్నారు.

దాడులు చేపట్టని డ్రగ్ ఇన్‌స్పెక్టర్

ఉమ్మడి జిల్లాలోనే అనంతపురం తర్వాత అతి పెద్ద పెద్ద పట్టణం హిందూపురం. ఇక్కడ ఎక్కువ అసుపత్రులు ఉన్నాయి. పట్టణంలోని సుమారు 100కు పైగా మెడికల్ షాపులు ఉన్నాయి. మడకశిర, పెనుకొండ, గోరంట్ల, కదిరి తదితర పట్టణాలు ఇక్కడున్న డ్రగ్ ఇన్స్‌పెక్టర్ పరిధిలోకి వస్తాయి. హిందూపురంలో డ్రగ్ ఇన్స్‌పెక్టర్ కార్యాలయం ఉంది కాని అధికారి మాత్రం లేరు. ఉన్నా తనఖీలు చేయరు. ఎలాంటి చర్యలు చేపట్టరు. దీంతో కనీస విద్యార్హత లేని వారు సైతం బినామి పేర్లతో మెడికల్ షాపులను ఏర్పాటు చేసుకుని అందినకాడికి దండుకుంటున్నారు. దీనిపై డ్రగ్ ఇన్స్‌పెక్టర్ల బృందం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తే పెద్ద కుంభకోణం బయటపడుతుంది. అయితే ఔషధ నియంత్రణ అధికారులు ఈ విషయంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడంతో మెడికల్ షాపు నిర్వహకులు ధరల మాయాజాలం చేసి ప్రజల నుంచి అడ్డంగా దోచుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మెడికల్ షాపుల్లో దోపిడీని అరికట్టాలని వినియోగదారులు కోరుతున్నారు.

పట్టణంలోని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం

తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

తహశీల్దార్ కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ ఆందోళన

ప్రజాశక్తి-హిందూపురం

ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పోరేట్, ప్రవేటు విద్యాసంస్థలపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం ఆందోళన చేసి, తహశీల్దార్ హసీనా సుల్తానాకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతు పట్టణంలో ఉన్న కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విచ్చలవిడిగా విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు. ఇది చాలదన్నట్లు పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు, టైలు, యూనిఫామ్, నోటు బుక్కులు కోనుగోలు చేయాలని నిబంధన పెట్టి దాని రూపంలో కూడా అదనంగా ఫీజులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. జీవో నెంబర్ 53 ప్రకారం ఫీజులు వసూలు చేసే విధంగా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జయచంద్ర, చంద్రశేఖర్, హర్ష కుమార్, లిఖిత్, భగత్, రోహిత్, మహేష్, ప్రసన్న, వినోద్, అభి తదితరులు పాల్గొన్నారు.

వృత్తి పోలీసు.. ప్రవృత్తి పౌరాణిక నాటకాలు..

హెడ్‌కానిస్టేబుల్‌కు అరుదైన గౌరవం

లక్ష్మయ్యకు అవార్డు అందజేస్తున్న తోటి కళాకారులు

బత్తలపల్లి : ఓ వైపు పోలీసు శాఖలో విధులు, మరోవైపు కళా రంగంలో రాణిస్తున్న హెడ్ కానిస్టేబుల్ లక్ష్మయ్యకు అరుదైన గౌరవం దక్కింది. పోలీసుగా విధులు నిర్వర్తిస్తూనే, పౌరాణిక నాటకాల్లో రాణిస్తూ విశేష ప్రతిభ కనబరిచిన లక్ష్మయ్యకు "సిటిజన్ వెల్ఫేర్ ఫోరం, ఫ్రైడ్ ఇండియా కల్చర్" వారు "రంగస్థల స్టేజ్ యాక్టర్" అవార్డు ప్రదానం చేశారు. కర్నాటకలోని హంపిలోని శ్రీకృష్ణదేవరాయ నృత్యోత్సవం వారు ఏటా మే 27వ తేదీ అవార్డులు ప్రదానం చేస్తారు. అందులో భాగంగా బత్తలపల్లి పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న లక్ష్మయ్యను "రంగస్థల స్టేజ్ యాక్టర్" అవార్డుకు ఎంపిక చేశారు. లక్ష్మయ్య 30 ఏళ్లుగా పౌరాణిక నాటకాల్లో రాణిస్తూ పోలీసు విధులనూ నిర్వర్తిస్తున్నారు. హరిశ్చంద్రుడు, నక్షత్రిక, వీరబాహు, సత్యకీర్తి, కాలకౌషకుడు, తదితర పాత్రల్లోపోషించినట్లు తెలిపారు. అలాగే గ్రామా ల్లో ప్రజలను జాగృతి చేయడానికి చేపట్టిన పోలీస్ జాగృతి కళాజాత, జానపద గేయాలతో పాటు పలుచోట్ల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. హంపిలో కళాకారుల కు అందజేసిన అవార్డుల కార్యక్రమానికి లక్ష్మయ్య వెళ్లకపోవడంతో తోటి కళాకారులచే ట్రస్ట్ వారు మెడల్స్, శ్రీకృష్ణదేవరాయ విగ్రహం, ప్రశంసా పత్రాలు పంపినట్లు ఆయన తెలిపారు. అవార్డు గ్రహీత లక్ష్మయ్యను పలువురు కళాకారులతో పాటు సిఐ మన్సూరుద్దీన్, ఎస్ఐ టీవీ శ్రీహర్ష, పోలీసులు అభినందించారు.

గృహనిర్మాణాలు ప్రారంభించని వారి పట్టాలు రద్దు : కలెక్టర్

ప్రజాశక్తి - లేపాక్షి

జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారుల ఇళ్లపట్టాలను రద్దు చేయాలని కలెక్టర్ అరుణ్‌బాబు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మండలం పరిధిలోని బిసలమనేపల్లి పంచాయతీ పరిధిలోని రాజీవనగర్ కాలనీ వద్ద గల జగనన్న కాలనీలో పర్యటించారు. ఇళ్ల నిర్మాణాల్లో మరింత పురోగతి సాధించాలని అధికారులను ఆదేశించారు. లబ్దిదారులు తమ గృహాలను వేగంగా నిర్మించుకునేలా రుణాలిప్పించాలని సూచించారు. నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమన్వయంతో పనిచేస్తేనే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఇందుకోసం అధికారులు సమగ్ర ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. సచివాలయం ఇంజినీరింగ్ అసిస్టెంట్ స్థాయి నుంచి జిల్లా అధికారి స్థాయి వరకు లక్ష్యసాధన దిశగా .ప్రణాళిక ఉండాలన్నారు. బిసలమనేపల్లి లేఅవుట్‌లో వారం రోజుల్లోపు విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని సంబందిత అధికారులనుకలెక్టర్ అధికారులు ఆదేశించారు. పునాది దశలో ఉన్న గృహాలు రూఫ్ దశకు, రూఫ్ దశలో ఉన్నవి స్లాబ్ దశకు, స్లాబ్ దశలో ఉన్నవాటిని వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించని వారి ఇళ్లపట్టాలను రద్దు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, తహశీల్దార్ కాటంబాబు, ఎంపిడిఒ నరసింహ నాయుడు, హౌసింగ్ ఎఇ వాసంతి, ట్రాన్స్‌కో ఎఇ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు : జగనన్న లే అవుట్లలో కనీస సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం చేయొద్దని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు అధికారులకు సూచించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం చిలమత్తూరు మండలం టేకులోడు క్రాస్ సమీపంలోని జగనన్న లే అవుట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్దిదారులు లే అవుట్ లో నెలకొన్న మురుగుకాలువ సమస్యపై కలెక్టర్‌కి విన్నవించారు. గురుకుల పాఠశాల నుండి వచ్చే మురుగునీరు నేరుగా కాలనీలో చేరడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అనేక సార్లు అధికారులకి ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన కలెక్టర్ వెంటేనే సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కనీస వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహించకూడదని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తిక్,తహశీల్దార్ నాగరాజు,హౌసింగ్ ఏఈ రాజేంద్ర ఇంజనీరింగ్ అసిస్టెంట్ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా చేపట్టిన ఇళ్ల నిర్మాణాల్లో మరింత పురోగతి సాధించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు ఆదేశించారు. ఈ మేరకు ఆయన పెనుగొండ సబ్ కలెక్టర్ కార్తీక్, హౌసింగ్ పీడీ చంద్ర మౌలి రెడ్డి కలిసి హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని కోటిపి లేఅవుట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న కాలనీలలోని పక్కా గృహాల నిర్మాణాల్లో పురోగతి సాధనకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, తహశీల్దార్ హసీనా సుల్తానా ఇతర అధికారులు పాల్గొన్నారు.

లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్

పార్టీకి పూర్వ వైభవం తెద్దాం

టిడిపి నియోజకవర్గ పరిశీలకులు నరసింహులు యాదవ్

ప్రజాశక్తి -పెనుకొండ

వచ్చే ఎన్నికల్లో టిడిపికి పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా పనిచేద్దామని టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు నరసింహులు యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణం లోని టీడీపీ కార్యాలయం వద్ద టీడీపీ జిల్లా అధ్యక్షులు బికె. పార్థసారథి ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ నియోజకవర్గం చర్చా వేదిక ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన టిడిపి నియోజకవర్గ పరిశీలకులు నరసింహులు యాదవ్ మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. నియోజకవర్గంలో గ్రూప్ రాజకీయాలు చేస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం బికె.పార్థసారథి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సైకో పాలనను రాష్ట్రం నుంచి తరిమికొట్టి మన భవిష్యత్తుకు గ్యారెంటీ ఇచ్చే చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసుకొందామని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ మొదటి మేనిఫెస్టోను పెనుకొండ నియోజకవర్గం గ్రామ గ్రామాలలోకి తీసుకొని వెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చిన్నవెంకటరాముడు, రామక్రిష్టప్ప, కురుబ కృష్ణమూర్తి, కేశవయ్య, అశ్వర్థనారాయణ, హుజూర్, రొద్దం నరసింహులు, చిన్నప్పయ్య, భానుకీర్తి, సిద్దలింగప్ప, సోమశేఖర్,నరహరి,సిద్దయ్య, లక్ష్మిరెడ్డి, రవి శంకర్, గాయత్రి,నాగమణి, అనసూయమ్మ, బేబీతోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి జిల్లా అధ్యక్షులు పార్థసారథి

శ్రీసత్యసాయి కార్మికులకు

పిఎఫ్, ఇఎస్ఐ బకాయిలు చెల్లించాలి

నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు, కార్మికులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

శ్రీసత్యసాయి తాగునీటి సరఫరా పథకంలో పని చేస్తున్న కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐ బకాయిలను తక్షణమే చెల్లించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు డిమాండ్ చేశారు. శుక్రవారం శ్రీసత్యసాయి తాగునీటి పథకం బోర్డు మీటింగ్ నిర్వహించిన నేపథ్యంలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు స్థానిక కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎమ్.గౌతమిని కలిసి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో శ్రీసత్యసాయి వాటర్ సప్లయ్ స్కీమ్‌లో 572 మంది కార్మికులు 22 సంవత్సరాలుగా పని చేస్తున్నారన్నారు. ఎల్‌టికంపెనీ పనుల నుంచి వైదొలగిన తరువాత కాంట్రాక్టర్లు మారుతూ వస్తున్నారని తెలిపారు. దీంతో పిఎఫ్ కార్మికుల ఖాతాకు చెల్లించాల్సిన పిఎఫ్ బకాయిలు 9 నెలలుగా చెల్లించలేదన్నారు. ఇఎస్ఐ 9 నెలల నుంచి కట్టడం లేదన్నారు. దీంతో కార్మికుల కుటుంబీకులు అనారోగ్యానికి గురైతే ఇఎస్ఐ క్లీనిక్‌లకు వెళితే అర్హత లేదని చెబుతుండటంతో ఆందోళన చెందుతున్నారని తెలిపారు. 22 సంవత్సరాలుగా కొనసాగుతున్న పిఎఫ్, గ్రాట్యూటీ, ఇఎస్ఐ, బోనస్, లీవ్‌ఎన్‌క్యాష్‌మెంట్ సకాలంలో అందించాలన్నారు. 2 నెలల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని కోరారు. మెయింటెనెన్స్‌కు సంబంధించి 22 సంవత్సరాలుగా పని చేస్తున్న మోటార్లు పాతబడి పోవడం, వాటికి రీప్లేస్ లేకపోవడంతో తాగునీటి సరఫరా పైపులైన్లు బలహీనమయ్యాయని చెప్పారు. కాలిపోయిన మోటార్లను కూడా రోజుల కొద్దీ మరమ్మతులు చేయించలేని దుస్థితి నెలకొందన్నారు. మెయింటేనెన్స్ సరిగ్గా నిర్వహించి సమస్య తలెత్తకుండా చూడాలని కోరారు. 150 గ్రామాలకు 25 రోజులుగా నీరు అందకపోవడానికి కాలిపోయిన మోటార్లను రీపేరీ చేయించకపోవడంతోనే అని అన్నారు. పుట్టపర్తి ఫేజ్-2లో 86 మంది కార్మికులకు 12 నెలల పిఎఫ్ డబ్బులు ఖాతాలో జమ కాలేదన్నారు. కాంట్రాక్టర్ సలాంఖాన్ మాత్రం చెల్లించినట్లు చెబుతున్నారని, పరిశీలించి కార్మికుల ఖాతాల్లో పిఎఫ్ జమ చేయాలని కోరారు. వెంగళమ్మ చెరువు హెచ్ఎస్ఎస్ఎస్ కెనాల్ పంప్‌హౌస్‌లకు 2 సంవత్సరాలుగా రోడ్డు రిపేరి పేరుతో విద్యుత్ సరఫరా చేయ లేదన్నారు. దీంతో 150 గ్రామాలకు తాగునీరు అందడం లేదన్నారు. విద్యుత్ సరఫరా అయ్యేలా చూడాలని కోరారు. స్పందించిన కలెక్టర్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి వెంకటనారాయణ, శ్రీసత్యసాయి తాగునీటి పథకం కార్మికుల యూనియన్ నాయకులు ఎన్.తిరుపాలు, లక్ష్మిరెడ్డి, లక్ష్మినారాయణ, నారపరెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పనే జగనన్న లక్ష్యం : ఎమ్మెల్సీ

ప్రజాశక్తి-హిందూపురం

రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి విద్య, వైద్యం, ఉపాధికల్పించడమే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి లక్ష్యం అని, అందుల్లే కార్పొరేట్ కంపెనీ నిర్వాహకులతో చర్చించి మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేశామని ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ కార్యాలయం. సీడాప్లు సంయుక్తంగా మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా ఎమ్మెల్సీ ఇక్బాల్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతు యువత అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాబ్ మేళాలను నిరుద్యోగులు, యువత తప్పక సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ మెగా జాబ్‌మేళాలలో 14 కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించగా 205 మంది నిరుద్యోగులు ప్రతిభ కనబరిచి ఉద్యోగాలు పొందినట్లు జిల్లా నైపుణ్యాభివద్ధి సంస్థ అధికారి ఆబ్దుల్ ఖయ్యూమ్ తెలిపారు. అనంతరం స్కిల్ హబ్ సెంటర్ ద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్, డీఆర్డీఏ పీడీ నరసయ్య, చైర్‌పర్సన్ ఇంద్రజలు. సరిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు కొండురు వేణుగోపాల్ రెడ్డి, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎస్పీ

కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కు అందజేత

పుట్టపర్తి రూరల్: గత మార్చిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన ఏఆర్ కానిస్టేబుల్ ఆర్.మల్లికార్జున కుటుంబానికి శుక్రవారం ఎస్పీ మాధవరెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని ఎస్పీ ఛాంబర్‌లో కానిస్టేబుల్ భార్య ఆర్.అశ్వినికి ఎస్పీ రూ. 1,00,000 చెక్కును అందజేశారు. అలాగే వారి కుటుంబానికి అందాల్సిన ఇతర ఆర్థిక సహాయాన్ని కూడా వీలైనంత త్వరగా వచ్చేలా చర్యలు తీసుకుంటామని, వారి కుటుంబానికి పోలీస్ శాఖ నిరంతరం తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎఎస్పీ ఎన్.విష్ణు, ఏఆర్ డిఎస్‌పి విజయ్‌కుమార్, ఏవో సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

తలుపుల : మండల పరిధిలోని బురుజుపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం ప్రత్యేకాధికారి (పంచాయతీరాజ్ డిఇ) మధుసూదన్ సందర్శించి రికార్డులను క్షుణ్ణంగా పరిశీ లించారు. అలాగే పిల్లల హాజరు శాతం, గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారం గురించి అంగన్‌వాడీ కార్యకర్త అశ్వినిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిల్లలతో కాసేపు ముచ్చటించారు. కేంద్రంలో ఉన్న స్టాకును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజు, రమణ, తదితరులు ఉన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి మధుసూదన్

రోడ్డు ప్రమాద మృతులకు నివాళి

గోరంట్ల రూరల్: మండల పరిధిలోని గౌనివారిపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వెంకటశివారెడ్డి, జయమ్మ మృతదేహాలను శుక్రవారం ఎమ్మెల్యే శంకరనారాయణ, మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారథి వేర్వేరుగా సందర్శించారు. మలసముద్రం గ్రామానికి చెందిన వెంకటశివారెడ్డి, జయమ్మ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకుని వారు పెనుకొండ ప్రభుత్వాసుపత్రికి వెళ్లి మృత దేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట పాతూరి శంకరరెడ్డి, బుదిలివాండ్లపల్లి భాస్కరరెడ్డి, వైసిపి నాయకులు ఉన్నారు. పార్థసారథి వెంట అశ్వర్థరెడ్డి, వెంకటరెడ్డి, నరేంద్ర, మణిశేఖర్, టిడిపి నాయకులు ఉన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

మడకశిర రూరల్ : ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని మడకశిర డివిజన్ మలేరియా అధికారి భక్తుల కోదండరామిరెడ్డి సూచించారు. మలేరియా నివారణ మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం ఆయన తహశీల్దార్ ఆర్.బాలాంజనేయులుతో కలిపి పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించారు. అలాగే పరిసరాల పరిశుభ్రతపై పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా కోదండరామిరెడ్డి మాట్లాడుతూ ప్రజలు వారంలో ఒకరోజు ఫ్రై డేను డ్రై డేగా పాటించాలని సూచించారు. వారి వెంట రెవెన్యూ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

పనిచేయని ఆధార్ కేంద్రాలు.. ప్రజలకు తప్పని ఇక్కట్లు

కొత్తచెరువు: కొత్త చెరువు గ్రామ సచివాలయాల్లో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాలు సక్రమంగా పనిచేయకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. సచివాలయం-2, 3లో రెండు నెలల క్రితం ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయితే సర్వర్ సమస్య రావడంతో వేలిముద్రలు పడక ప్రజలు రోజూ సచివాలయా చుట్టూ తిరిగుతున్నారు. నూతన జిల్లా ఏర్పాటు కావడంతో ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డును అప్‌డేట్ చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశించడంతో ప్రజలు ఈ కేంద్రాలకు తరలివస్తున్నారు. అయితే సర్వర్ సక్రమంగా పని చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ పరిశీలన

ప్రజాశక్తి-బత్తలపల్లి

రేషన్ కార్డుదారులకు వాహనం ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న తీరును శుక్రవారం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి (డిఎస్‌ఒ) వంశీకృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన బత్తలపల్లిలో పలుచోట్ల వాహనం ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యం, చక్కెర, కంది బేడలు, తదితర నిత్యావసర సరుకుల తూకాలను బత్తలపల్లి సిఎస్‌డిటి శారదతో కలిసి పరిశీలించారు. ఈ నెల నుంచి పంపిణీ చేస్తున్న రాగుల నాణ్యతను పరిశీలించారు. అనంతరం ప్రతినెలా వాహనం ద్వారా నిత్యావసర సరుకులు సక్రమంగా అందుతున్నాయా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. జూన్ 12 నుంచి పాఠశాలలు పున్ణ ప్రారం భం కానుండడంతో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు మధ్యాహ్న భోజన పథకానికి బియ్యం చేరేలా చర్యలు తీసుకోవాలని సిఎస్‌డిటిని ఆదేశించారు.

సరుకుల పంపిణీని పరిశీలిస్తున్న డిఎస్‌ఒ వంశీకృష్ణారెడ్డి

వసతిగృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, హెచ్ డబ్ల్యుఒలు ప్రధాన కేంద్రాలలో నివాసం ఉండాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు అధికారుల ఆదేశించారు. శుక్రవారం స్థానిక స్పందన సమావేశ భవనంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ, వసతి గృహ సంక్షేమ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 12 నుంచి వసతిగృహాలు పున: ప్రారంభం అవుతున్న నేపథ్యంలో రెండు రోజుల్లోగా అన్ని వసతిగృహాలను శుభ్రం చేయించాలని ఆదేశించారు. ముఖ్యంగా హెచ్ డబ్ల్యుఒలు ప్రధాన కేంద్రాలలో నివాసం ఉండాలని సంబంధిత అధికారులు తమ చిరునామాలు జాబితాలను వారం లోపల తనకు, జిల్లా అధికారులకు సమర్పించాలని చెప్పారు. తాను హాస్టళ్లను ఆకస్మికంగా తనిఖీలు చేస్తానని విధులలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు విద్య వారి ఆరోగ్యం తదితర అంశాలపై దృష్టి సారించాలన్నారు. జగనన్న విద్య, వసతి దీవెన పథకం సక్రమంగా అమలు జరుగుతున్న విషయాలను జిల్లా అధికారులు పర్యవేక్షించాలన్నారు. పదవ తరగతి విద్యార్థుల విద్యా బోధనపై దృష్టి సాధించి వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలన్నారు. జిల్లా అధికారులు మధ్యాహ్న భోజనం పథకం అమలు, విద్యాస్థాయిని పరిశీలించాలన్నారు. హాస్టళ్లలో ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులు శుభ్రపరచాలని, అర్హులైన వారందరికీ వసతిగృహాల్లో ప్రవేశం కల్పించాలని ఆదేశించారు. తాగునీరు, లైట్లు, ఫ్యాన్లు తదితర సదుపాయాలు కల్పించాలన్నారు. మెనూ సక్రమంగా పాటించాలని హాస్టళ్లలో ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగ ప్రసాద్, వెనుకబడిన తరగతుల సాధికారిక అధికారి నిర్మల జ్యోతి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహనరామ్, సహాయ సంక్షేమ, వసతి గృహాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

గృహ నిర్మాణం ప్రారంభించకపోతే పట్టా రద్దు :ఆర్డీవో

ప్రజాశక్తి-కొత్తచెరువు

జగనన్న కాలనీలో గృహాలు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణాలు ప్రారంభించకపోతే పట్టాలు రద్దు చేస్తామని పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ హెచ్చరించారు. కొత్తచెరువు పరిధిలో చేపట్టిన మూడు లే అవుట్లలో శుక్రవారం ఆమె గృహ నిర్మాణాలను పరిశీలించి మాట్లాడారు. పట్టాలు మంజూరు చేసి రెండున్నరేళ్లు పూర్తయిన నిర్మాణం లో తీవ్ర జాప్యం చేస్తున్నారన్నారు. అధికారులు లబ్ధిదారులకు అవగాహన కల్పించి గృహాలు నిర్మించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెనుగొండ రోడ్డులో సర్వే నెంబర్-483లో 370 మందికి పైగా పట్టాలు మంజూరు చేయగా ఎక్కువ శాతం పునాదులకే పరిమితమ య్యాయి, ఇక్కడ లబ్ధిదా రుల ఎందుకు నిర్మాణాలు చేపట్టలేదని ప్రశ్నించారు. కాలనీకి రహదారి సమస్య ఉన్నందున నిర్మాణాలు చేపట్టేందుకు లబ్ధిదారులు ముందుకు రాలేదని అధికారులు సమాధానమి చ్చారు. ఇక్కడ ఇంటి నిర్మాణాలు వెంటనే ప్రారం భించాలని, లేనిచో లబ్ధిదారులకు నోటీసులు జారీ చేసి పట్టాలు రద్దు చేయాలని ఆమె సూచించారు. 384, 392 సర్వే నంబర్లలో ఇంటి నిర్మాణం పనుల ను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించా రు. ఆర్డీవో వెంట ఎంపిడిఒ సిద్ధారెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ స్వాతి, హౌసింగ్ ఏఈ రమణారెడ్డి, విఆర్వోలు శ్రీనివాసులు, వేణుగోపాల్, వీఆర్‌ఏలు శివప్రసాద్, సాయిగంగాధర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

గృహ నిర్మాణాలను పరిశీలిస్తున్న ఆర్డీవో భాగ్యలక్ష్మి

వ్యాయామంతోనే ఆరోగ్యకర జీవితం : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

ప్రజలు ఆరోగ్యవంతమైన జీవితం గడపాలంటే ప్రతి రోజూ వ్యాయామం చేయాలని జిల్లా వైద్యాధికారి ఎస్వీ కృష్ణారెడ్డి సూచించారు. అతిసార నియంత్రణ పక్షోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని కప్పలబండ గ్రామం అంగన్‌వాడీ కేంద్రంలో పుట్టపర్తి ప్రాథమిక వైద్య సిబ్బంది "మాతా శిశు సంరక్షణ, వడదెబ్బ, సీజనల్ వ్యాధులు, ఉధత అతిసార నియంత్రణ"పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ ఐదేళ్లలోపు పిల్లల్లో అతిసార వ్యాధి లక్షణాలు, చికిత్స, ఓఆర్ఎస్, జింక్ మాత్రల ప్రాముఖ్యత, వాటి వినియోగం గురించి వివరించారు. చేతులు శుభ్రంగా ఉంచుకోవాలి, పరిసరాల పరిశుభ్రత పాటించాలి, సురక్షితమైన తాగునీరు ప్రాముఖ్యతను తెలిపారు. వ్యాయామం చేయడం వల్ల శారీరక ఉల్లాసంతో పాటు మానసిక ఒత్తిడి తగ్గి సంతోషంగా జీవించవచ్చని తెలిపారు. డ్రైడే ఫ్రైడే పాటించాలని, పోషకాహారం తీసుకోవాలని, వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి చిన్న పెద్దన్న, పుట్టపర్తి వైద్యాధికారి డాక్టర్ ఎం.నాగరాజు నాయక్, సామాజిక ఆరోగ్య కార్యకర్త నగేష్, ఏఎంఓ లక్ష్మీనాయక్, ఎస్‌యుఓ రమణయ్య, ఎంఎల్‌హెచ్‌పి అపర్ణ, ఏఎన్ఎం ప్రమీల, ఆశావర్కర్ జ్యోతి, అంగన్‌వాడీ కార్యకర్తలు, పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న డిఎంహెచ్ఒ ఎస్వి కృష్ణారెడ్డి

గజమాలతో ఎమ్మెల్యే కేతిరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం, ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, మున్సిపల్ ఛైర్ పర్సన్ లక్ష్మి, తదితరులు

నూతన మున్సిపల్ ఛైర్‌పర్సన్ భారీ ర్యాలీ

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

ధర్మవరం మున్సిపల్ నూతన ఛైర్‌పర్సన్ చేనేత వర్గానికి చెందిన కాచర్ల లక్ష్మి శుక్రవారం పట్టణ పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఉదయం శివనగర్ శివాలయంలో కాచర్ల లక్ష్మి, చేనేత నాయకులు కాచర్ల అంజి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని గజమాలతో సన్మానించగా ఎమ్మెల్యే ర్యాలీని ప్రారంభించారు. వారు శివనగర్ శివాలయం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకూ కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కేరళ వాయిద్య కళాకారుల డప్పుల వాయిద్యాలు ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని తన ఛాంబర్లో ప్రత్యేక పూజల అనంతరం ఆమె ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్లు యర్రగుంట్ల భాగ్యలక్ష్మి, పెనుజూరు నాగరాజు, కౌన్సిలర్లు చెలిమి రామకృష్ణమ్మ, గడ్డం వరలక్ష్మి, తొండమాల ఉమాదేవి, తీర్థాల స్వర్ణలత, కత్తే ఆదిలక్ష్మి, మాసపల్లి సాయికుమా ర్, చందమూరి నారాయణరెడ్డి, జయరాంరెడ్డి, శంకర తేజేశ్వర్, జెసిబి రమణ, అత్త జిలాన్ బా షా, బ్రహ్మయ్య, పురుషోత్తం రెడ్డి, గజ్జల శివ, కేతా లోకేష్, నీలూరి వెంకటరాముడు ఎల్లయ్య, కడప రంగ స్వామి, నాయకులు చాంద్‌బాషా, కోటిరెడ్డి బాలిరెడ్డి, రాయపాటి రామకృష్ణ, చెలిమి పెద్దన్న, సరితాల బాషా, చిల్లావారి భాస్కర్, యుగంధర్, బండారు ఆదినారాయణ, తోపుదుర్తి వెంకట రాముడు, దాసునాయక్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కేతిరెడ్డికి కతజ్ఞతలు తెలుపుతున్న ఎంపిపి దంపతులు, ఎమ్మెల్యే శంకరనారాయణను కలిసిన బగ్గిరి త్రివేణిరెడ్డి దంపతులు

ఎమ్మెల్యేలను కలిసిన ఎంపిపి దంపతులు

బత్తలపల్లి : బత్తలపల్లి ఎంపిపిగా పదవీ ప్రమాణ స్వీకారోత్సవం చేసిన బగ్గిరి త్రివేణిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి దంపతులు శుక్రవారం ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి దంపతులను, పెనుగొండ ఎమ్మెల్యే శంకర నారాయణను కలిసి కతజ్ఞతలు తెలిపారు. వారు తొలుత ధర్మవరంలోని ఎమ్మెల్యే స్వగహంలో కేతిరెడ్డి, ఆయన భార్య సుప్రియను మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకేలు అందజేసి శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం పెను కొండ ఎమ్మెల్యే శంకరనారాయణను ఆయన నివాసంలో కలిసి పూలబొకే అందజేశారు. వారి వెంట వైసిపి రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కమతం ఈశ్వరయ్య, ఈడిగ కాశప్ప, బండి నాగభూషణ, సంద్ర రామకృష్ణ, నరేందర్ రెడ్డి, మునలప్ప, వెంకటేష్, బండి వీరనారప్ప, పోట్లమర్రి సర్పంచి అక్కిం దామోదర్, తదితరులు ఉన్నారు.

రాష్ట్రంలో అభివృద్ధి ఏదీ..?

కదిరి టౌన్ : ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం అభివృద్ధి మాటేమిటి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బడాసుబ్బిరెడ్డి ప్రశ్నించా రు. పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో శుక్రవారం జగన్మోహన్ అధ్యక్షతన పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై మోయలేని భారం వేశాయని విమర్శించా రు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను ఊరించడం తప్ప అభివృద్ధి కనుమరుగైందని ధ్వజమెత్తారు. వివిధ శాఖల్లో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సిం గ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను విస్మరించి అధికారం కోసం అడ్డదారులు తొక్కే పార్టీలకు ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి పాలనపై వ్యతిరేకత ప్రారంభమైందని, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అన్ని రాష్ట్రాల్లో కర్నాటక తరహా ఫలితాలు వస్తాయన్నారు. సమావేశంలో పట్టణ కార్యదర్శి జిఎల్ నరసింహులు, రామ్మోహన్, బాబ్‌జాన్, సాంబశివ, ముస్తాక్, ఫైరోజ్, శాంతిబాయి, రామాంజనేయులు, తదితర లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బడా సుబ్బిరెడ్డి

అతిసార నియంత్రణపై ర్యాలీ

ముదిగుబ్బ : మండల పరిధిలోని మలకవేముల పిహెచ్‌సి వైద్యాధికారి లక్ష్మీ ఆధ్వర్యంలో శుక్రవారం నాగారెడ్డిపల్లి గ్రామం లో అతిసార నియంత్రణపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ 0-5 సంవత్సరాల పిల్లలు జరిగే మరణాలు 50% నీళ్ల వీరేచనలు, న్యూమోనియా వల్ల జరుగుతున్నాయన్నారు. కావున తల్లిదండ్రులు పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హ్యాండ్ వాష్, పరిసరాల పరిశుభ్రత, శుభ్రమైన నీరు, ఆహారం తీసుకోవాలని, చంటి పిల్లలకు పాలు ఇచ్చేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల తల్లులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ వేణుగోపాల్‌రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అతిసార నియంత్రణపై ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

జగనన్న విద్యాకానుక కిట్ల పరిశీలన

అమరాపురం: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేపట్టినట్లు డిపిఒ విజయ్‌కుమార్ తెలిపారు. ఆయన శుక్రవారం ఎంఈఓ సత్యనారాయణ, ఎంపిడిఒ మునిస్వామితో కలిసి స్థానిక ఎంఇఒ కార్యాలయంలో ఉంచిన జగనన్న విద్యా కానుక కిట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డిపిఒ మాట్లాడుతూ పాఠశాల తెరిచే లోపు ప్రతి విద్యార్థికి పాఠ్యపుస్తకాలు, కిట్లు అందించాలన్నారు. అనంతరం ఎంపిడిఒ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు.

చంద్రబాబుతోనే 'భవిష్యత్తుకు గ్యారెంటీ': 'పల్లె'

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు పాలనతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ అని మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ జగన్ పాలనలో అవినీతి అక్రమాలు, దౌర్జన్యాలతో ప్రజలు విసిగిపోయారన్నారు. మహానాడులో చంద్రబాబు ప్రకటించిన పథకాలు అన్ని వర్గాలకు ప్రయోజనకరమన్నారు. కొందరు పార్టీ నియమాలను ఉల్లంఘిస్తున్నారని అటువంటి వారిపై పార్టీ కఠిన నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. అనంతరం పల్లె విలేకరులతో మాట్లాడు తూ టిడిపి అధికారంలోకి వస్తే వైసిపి రద్దు చేసిన చంద్రన్న కానుక, రంజాన్ తోఫా తదితర పథకాలు పునరుద్ధరిస్తానే చంద్రబాబు ప్రకటించిన పథకాలన్నీ అమలు చేస్తామన్నారు. చంద్రబాబుకు సంపద పెంచడం తో పాటు ప్రజలకు పంచడం కూడా తెలుసు అన్నారు. కార్యక్రమంలో ఆరు మండలాల కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మినీ మేనిఫెస్టో కరపత్రాలను విడుదల చేస్తున్న పరిటాల శ్రీరామ్

విభేదాలు పక్కనపెట్టి కలిసి పనిచేయండి : పరిటాల శ్రీరామ్

ధర్మవరం టౌన్ : రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం 'భవిష్యత్తుకు గ్యారెంటీ' నియోజకవర్గ చర్చావేదిక నిర్వహించగా నియోజకవర్గ పరిశీలకులు మల్లికార్జున పాల్గొన్నారు. చారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ టిడిపి గెలుపు కోసం విభేదాలను పక్కనపెట్టి కలిసి పని చేద్దామన్నారు. ధర్మవరంలో జరుగుతు న్న అరాచకాలు, దౌర్జన్యాలకు ఎదురు నిలబడతానన్నారు. వైసిపిని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. మహానాడు మేనిఫెస్టోతో టిడిపి గెలుపు ఖాయమైందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబును సీఎం చేయడమే ధ్యేయం : గుండుమల

మడకశిర : టిడిపి అధినేత చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడమే ధ్యేయమని నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. పట్టణంలోని యాదవ కల్యాణ మండపంలో శనివారం 'భవిష్యత్తుకు గ్యారెంటీ'పై నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చంద్రబా బు ప్రకటించిన పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో పరిశీలకులు పార్థసారథి రెడ్డి, లక్ష్మీనారాయణ, మనోహర్, కుమార స్వామి, దాసిరెడ్డి, మద్దనకుంటప్ప, గణేష్, కృష్ణమూర్తి, తెలుగు యువత అధ్యక్షుడు తిమ్మరాజు, ఉమాశంకర్, నియోజకవర్గంలోని ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నా రు. అనంతరం స్థానిక బాలాజీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో తిప్పేస్వామి సమక్షంలో మండల పరిధిలోని వైబిహల్లి గ్రామానికి చెందిన రామచంద్రప్ప, ముద్దా లింగప్ప, అమరా పురం మండలంలోని బసవనపల్లి పంచాయతీకి చెందిన హనుమంతరాయప్పతో పాటు 30 కుటుంబాలు టిడిపిలోకి చేరాయి. కార్యక్రమంలో కన్వీనర్లు మనోహర్, లక్ష్మీనారాయణ, బుడ్డయ్యపాలెం ప్రసాద్, రవీంద్రారెడ్డి, సర్పంచి రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పల్లె రఘునాథరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న గుండుమల తిప్పేస్వామి

నేరాలు ఘోరాలు

యువకుడు ఆత్మహత్య

రొద్దం: మండల పరిధిలోని పెద్దకోడిపల్లి గ్రామానికి చెందిన బోయ మంజునాథ్(32) శుక్రవారం సాయంత్రం గ్రామ సమీపంలోని పంట పొలాల్లో ఓ చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందాడు. వివరాలు. అతడికి పదేళ్ల క్రితం వివాహం కాగా 3 నెలలకే భార్య వదిలేసి వెళ్లిపోయింది. దీంతో పాటు అప్పులు ఎక్కువ కావడంతో జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకుని మృతి చెందినట్లు గ్రామస్తులు తెలపారు. విషయం తెలుసుకొన్న ఎస్ఐ నాగస్వామి సిబ్బందితో అక్కడికి చేరుకొని పరిశీలించి మృత దేహాన్ని పోస్టుమార్టుం నిమిత్తం పెనుకొండకు తరలించారు.

ఆత్మహత్యకు పాల్పడిన మంజునాథ్

రోడ్డుప్రమాదంలో యువకుడు మృతి

బత్తలపల్లి : అనంతపురం-కదిరి జాతీయ రహదారిపై మండల పరిధిలోని గుమ్మల్లకుంట క్రాస్ వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. బత్తలపల్లి పోలీసులు తెలిపిన వివరాలు.. గుమ్మల్లకుంట గ్రామానికి చెందిన నారాయణస్వామి కుమారుడు జగదీష్(21) తంబాపురం గ్రామానికి ద్విచక్రవాహనంపై వెళ్లి పని ముగించుకుని తిరిగి స్వగ్రామానికి బయల్దేరాడు. అతడు గుమ్మల్లకుంట క్రాస్ వద్ద వస్తుండగా బత్తలపల్లి నుంచి కదిరి వైపు వెళ్తున్న బొలెరో వాహనం ఢీ కొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే 108 వాహనంలో ఆర్డీటీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బత్తలపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న వైసిపి మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వాహనం బోల్తా.. వ్యక్తికి గాయాలు

ధర్మవరం టౌన్: మండల పరిధిలోని కుణుతూరు వద్ద ఉన్న బ్రిడ్జి సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున స్కార్పియో వాహనం అదుపు తప్పి రోడ్డుకు అడ్డంగా పడింది. ఈ ప్రమాదం లో వాహన యజమాని సాయి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. వివరాలు.. కొత్తచెరువుకు చెందిన సాయి అనంతపురం వెళ్తుండగా మలుపు వద్ద అదుపు తప్పి పల్టీలు కొట్టుకుంటూ బ్రిడ్జి ముందు భాగం వద్ద రోడ్డుకు అడ్డంగా పడింది. మరో 5 అడుగులు ముందుకెళ్లి ఉంటే బ్రిడ్జిపై నుంచి పడి పెను ప్రమాదం జరిగి వుండేదని స్థానికులు చెపుతున్నారు. వాహనం నుజ్జునుజ్జు అయినప్పటికీ ప్రాణాపాయం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. రూరల్ పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రించి రోడ్డుకు అడ్డంగా ఉన్న వాహనాన్ని తొలగించారు.

విద్యార్థులతో పాంచజన్య శ్రీనివాసులు

విలువలతో కూడిన విద్యనభ్యసించాలి

హిందూపురం : విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యనభ్యసించి ఉన్న త శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులు, పట్టణంతో పా టు పాఠశాలకు మంచి పేరు తేవాలని మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ రమణ, ఎంఈఓ గంగప్ప సూచించారు. పాంచ జన్య పాఠశాల వ్యవస్థాపక అధ్యక్షులు, పాంచజన్య భారతి శ్రీనివాస్ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు అధ్యక్షతన శుక్రవారం స్థానిక పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన 19 మంది విద్యార్థులకు రూ. 10వేల చొప్పున, కీర్తన(591)కు రూ. 20వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంవిఐ, ఎంఈఓ మాట్లాడుతూ శ్రీనివాసులు లాభాపేక్ష లేకుండా విద్యాలయం స్థాపించడంతో పాటు ఏటా విద్యార్థులకు స్కాలర్‌షిప్ ఇవ్వడం అభినందనీయమన్నారు. పాంచజన్య శ్రీనివాసులు మాట్లాడుతూ స్కాలర్ షిప్ తీసుకున్న విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకుని పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ డిఎస్ నందకుమార్, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్లు స్మిత, నందిత, హెచ్ఎం గాయత్రి, ఎఓ భాస్కర్, సూపరింటెండెంట్ విజయేంద్ర, ఏ హెచ్ఎంలు శశికళ, షేక్ అబ్దుల్ రజాక్, సతీష్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వారాహి యాత్రను జయప్రదం చేయండి: 'చిలకం'

ధర్మవరం టౌన్: వైసిపి పాలనలో జరిగిన దౌర్జన్యాలు, దాడులు, భూ కబ్జాలు, అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం చేసేందుకు జనసేనపార్టీ అధినేత పవన్ కల్యాణ్ వారాహి యాత్ర చేపట్టార ని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మదుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని తన నివాసంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పవన్‌కల్యాణ్ ఈ నెల 14వ తేదీ అన్నవరంలో యాత్రను ప్రారంభిస్తారన్నారు. కావున రాయలసీమ నుంచి కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున తరలివెళ్లి విజయవం తం చేయాలని కోరారు. వారాహి యాత్ర తేదీ ప్రకటించ గానే వైసిపి నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తుతున్నాయన్నారు. సీఎం జగన్ సొంత చిన్నాన్నను చంపినా ఇంతవరకూ హంతకులను బహిర్గతం చేయలేని పరిస్థితి ఉందన్నారు. సిబిఐకు అప్పగిస్తే వారితో ఆట్లాడుతున్నారన్నారు. తనను పత్తిపాడు నియోజకవర్గానికి ఇన్‌ఛార్జిగా నియమించిన పవన్‌కల్యాణ్, నాదెండ్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

విలేకరులతో మాట్లాడుతున్న మధుసూదన్‌రెడ్డి

రాగిపంట సాగు విస్తీర్ణం పెంచాలి

పుట్టపర్తి రూరల్: జిల్లాలోని రైతులు రాగి పంటను విరివిగా సాగు చేసేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఔటాల రమణారెడ్డి సూచించారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో శుక్రవారం శుక్రవారం పుట్టపర్తి మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించగా తహశీ నవీన్‌కుమార్, ఎంపిడిఒ అశోక్ కుమార్ రెడ్డి, ఎఒ వెంకటబ్రహ్మం, మండలి అగ్రి ఛైర్మన్ సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిరుధాన్యాల సాగు, రాగి పంటపై అవగాహన, డ్రిప్పు, స్ప్రింక్ల ర్లు, ఆరబికెల సేవలు, పంట నమోదు, పండ్ల తోటలు, విత్తన వేరుశనగ పంపిణీ, తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రాగి పంట సాగు చేసేలా రైతుల్లో అవగాహన పెంచాలని, రాగి పంటకు ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ ఆనందనాయక్, డిప్యూటీ తహశీల్దార్, పశుసంవర్ధక, పట్టు పరిశ్రమతో పాటు వివిధ శాఖల అధికారులు, ఆర్‌బికె సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మ్యాక్స్ వ్యాల్యూ
క్రెడిట్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్

రిజిష్టర్డ్ కార్యాలయము / ప్రధాన కార్యాలయము: త్రిసూర్) సిన్: యు65921కెఎల్1995పిఎల్‌సి009581
బెంగళూరు ప్రాంతీయ కార్యాలయము: నెం.16/ఎ, 9వ మెయిన్‌రోడ్డు, 3వ బ్లాక్, జయనగర్, బెంగళూరు - 560011, ఫోన్: 080-29650516
ఈమెయిల్: blrro.goldloans@maxvaluecredits.com

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా మా సంస్థ నందు బంగారు నగలు తాకట్టు పెట్టి రుణాలు పొందిన వారందరికీ అనేక సార్లు నోటీసులు పంపినప్పటికీ వారి యొక్క బకాయిలు చెల్లించని కారణంగా మరియు నగలను విడిపించుకోకపోవడం వలన దిగువ తెలిపిన షెడ్యూలు ప్రకారం వేలం వేయబడుతుంది. వేలంలో పాల్గొనదలచిన బిడ్డరు ధరావత్తు రూపంలో రూ.5,00,000/- డిపాజిట్ చేయడంతో, పాటు ఫోటో ఐడికార్డు & పాన్ కార్డు వివరాలు కూడా సమర్పించవలెను. బిడ్‌లో గెలుపొందిన బిడ్డరు తమ యొక్క అన్ని చెల్లింపులు వ్యాట్‌తో సహా RTGS/NEFT ద్వారా చెల్లించవలెను.

అనంతపురం వేలం సెంటర్: మడకశిర: వేలం తేది & సమయం: 17.06.2023 మ.3.00 గం॥లకు, మడకశిర శాఖ ఖాతాలు: 10476400000066, 068,10476420000254, 278,310,334,367, 377,379, 417,428,438,460,461,520,534, 587,610, 643,648,650, 657,10476680000209, 210,211,212. ట్రేడర్స్ లోన్ : 10476320000005, 006,013, 015, 016, 020..

పైన తెలిపిన తేదీన ఏదేని అనివార్య కారణాల వలన వేలం నిర్వహించని యెడల తదుపరి వేలం తేది మరియు ప్రదేశం వివరాలను కంపెనీ యొక్క వెబ్‌సైట్ నందు మరియు వేలం సెంటర్ నందు ప్రచురించబడుతుంది.

సం॥ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్

నేడు రైతు గర్జన

ఉరవకొండ : జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 10న ఉరవకొండలో నిర్వహించనున్న రైతు గర్జనను జయప్రదం చేయాలని సిపిఐ తాలూకా సహాయ కార్యదర్శి కురుగుంట మనోహర్, రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు బోయ గోపాల్ పిలుపునిచ్చారు. ఈమేరకు శుక్రవారం ఉరవకొండలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో హెచ్ఎల్సి కాలువను ఆధునీకరించాలని, హంద్రీనీవా కాలువను వెడల్పు చేసి మరొక సమాంతర కాలం నిర్మాణం చేపట్టాలని, కర్ణాటకలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న అప్పర్ భద్ర నిర్మాణ పనులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వజ్రకరూరు సిపిఐ కార్యదర్శి సుల్తాన్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగరాజు, నాయకులు హనుమంతు, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు పరీక్షలు

తలుపుల : స్థానిక పిహెచ్సిలో శుక్రవారం గర్భిణులకు డాక్టర్ మున్వర్ బాషా, డాక్టర్ సల్మా ప్రత్యేక పరీక్షలు చేశారు. అందులో 57 మందిని పరీక్షించగా 12 మందిలో రక్త హీనత ఉన్నట్లు గుర్తించి ఐరన్ సుక్రోజ్ ఇంజక్షన్స్ ఇచ్చారు. 16 మందిని ఉచిత అల్ట్రాసౌండ్ స్కానింగ్ కోసం కదిరికి పంపారు. అలాగే గర్భిణులకు ప్రసవ సమయం వరకూ తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. పుట్టపర్తిలో ఉపాధ్యాయుడిగా ఉన్న తలుపులకు చెందిన గంగిశెట్టి వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గర్భిణులు మొత్తం 190 మందికి ఉచితంగా పౌష్టికాహారం అందజేశారు.

గాండ్లపెంట: స్థానిక పిహెచ్సిలో శుక్రవారం గర్భిణులకు వైద్య పరీక్షలు చేసినట్లు వైద్యాధికారి మహేశ్వర్ మారుతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన 44 మందికి వైద్య పరీక్షలు చేసి మెరుగైన వైద్యం కోసం 12 మందిని కదిరి ఏరియా ఆసుపత్రికి పంపించినట్లు తెలిపారు. గర్భిణులకు ఐరన్, కాల్షియం మాత్రలు అందజేసి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించామ న్నారు. ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉంటారని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముదిగుబ్బ : కుటాగుళ్ల సబ్స్టేషన్లో మరమ్మతులు కారణంగా శనివారం(నేడు) ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శుక్రవారం ఏఈ చంద్రనాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. ముదిగుబ్బ మండల వ్యాప్తంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

నీటిని పొదుపుగా వాడుకోండి

బత్తలపల్లి: నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని ఏపీ కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ కోటి సూర్య ప్రకాష్‌బాబు, జడ్పీటీసీ కోటి సుధ సూచించారు. స్థానిక వినాయకనగర్, స్టేట్ బ్యాంకు దగ్గర, అనంతరూరల్ స్కూల్ ఏరియాల్లో ఏర్పాటు చేసిన నీటి కుళాయిలను శుక్రవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ నీటిని పొదుపుగా వాడుకోవాల న్నారు. కొళాయిల వద్ద ఘర్షణ వాతావరణం లేకుండా అందరూ ప్రశాంతంగా ఉండి నీటిని వాడు కోవాలని సూచించారు. గ్రామంలో నీటి సమస్య అధికంగా ఉన్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, అందరికీ నీరందేలా చర్యలు తీసుకుంటామని వివరించారు.

ప్రజలతో మాట్లాడుతున్న కోటి సూర్యప్రకాష్ బాబు, సుధ

ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శం

మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-ఉరవకొండ

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలులో సిఎం జగన్ తీసుకుంటున్న సాహసోపేత నిర్ణయాలతో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో 99 శాతం హామీలు అమలు చేసిన ఘనత దక్కుతుందన్నారు. హామీల అమలులో జగన్ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ముఖ్యంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు 10 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడం సాహసోపేత నిర్ణయంగా అభివర్ణించారు. అదేవిధంగా ఉద్యోగులు

విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

రోడ్డెక్కకుండా 12వ పీఆర్సీని అమలు చేశారన్నారు. అలాగే సీపీఎస్‌ను రద్దు చేయడంతో పాటు గ్యారెంటీ పెన్షన్ స్కీమ్ (జీపీఎస్)ను అమలులోకి తేవాలని నిర్ణయించి ప్రకటించారన్నారు. వీటన్నింటితో ఎన్నికల మ్యానిఫెస్టోను పూర్తిగా అమలు చేసిన ఏకైక ప్రభుత్వం మాదేనంటూ మేం గర్వంగా చెప్పుకుంటున్నామన్నారు. ఇకపోతే ఎలాంటి దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేస్తు న్నామన్నారు. నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న పంటల బీమాను తక్షణమే మం జూరు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రిని కోరామన్నారు. దీనిపై మంత్రి సానుకులం గా స్పందించారన్నారు. అదేవిధంగా రాకెట్ల వద్ద హంద్రీనీవా పై నిర్మిస్తున్న ఆమిద్యాల-రాకెట్ల లిఫ్ట్ సంబంధించి భూములు కోల్పోయిన రైతులకు పరిహారం త్వరలోనే అందనుంద న్నారు. ఉరవకొండతోపాటు మండలంలో పెండింగ్‌లో ఉన్న ఇంటిపట్టాలకు సంబంధించి హైకోర్టు పిపితో కూడా చర్చించామన్నారు. త్వరలోనే కోర్టులో క్లియరెన్స్ రాగానే మండలంలో దాదాపు 800 మంది లబ్ధిదారులకు స్థలాలు చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చంద్రమ్మ, సర్పంచి లలితమ్మ, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు బసవరాజు, జెసిఎస్ పట్టణ కన్వీనర్ ఆసీఫ్, వార్డు సభ్యులు పద్మావతి, వాసు, వసికేరి మల్లికార్జున, నాయకులు అమర్నాథ్, ఆటో సీనా, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది విధులకు డుమ్మా..

గోరంట్ల రూరల్: మండల పరిధిలోని కమ్మవారిపల్లి గ్రామ సచివాలయంలో ఉద్యోగులు విధులకు సరిగా హాజరుకాకపోవడంతో ప్రజలు మండిపడు తున్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామ సచివాలయ వ్యవస్థని తీసుకు రాగా సిబ్బంది విధులకు సరిగా హాజరుకాకుండా ప్రజల సమస్యలను గాలికి వదిలి కుంటి సాకులు చెబుతున్నారని గ్రామస్తులు వాపోయారు. శుక్రవారం పలువురు స్థానికులు సచివాలయాన్ని సందర్శించ గా అందులో వెల్ఫేర్ అధికారి, ఎఎన్ఎం మాత్రమే విధులకు హాజరయ్యారు. 2 నెలల నుంచి డిజిటల్ అసిస్టెంట్ లీవ్‌లో వెళ్లినట్లు సమాచారం. దీంతో ఆధార్, రేషన్‌కార్డుల్లో మార్పులు చేర్పులకు అవకాశం లేకుండా పోయి ందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా రు. అలాగే విత్తన వేరుశనగ కు సంబం

కమ్మవారిపల్లి గ్రామ సచివాలయం

ధించి సంబంధిత అధికారి విధులకు సరిగా హాజరు కాకపోవడంతో సచివాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నట్లు రైతులు తెలిపారు. రెవెన్యూ సమస్యలపై వచ్చే ప్రజలు కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఆయా విషయాలపై ఎంపిడిఒ రఘునాథగుప్తా, సర్పంచి మణిశివశంకర్‌రెడ్డిని వివరణ కోరగా కమ్మవారిపల్లి గ్రామ సచివాలయంలో ఇద్దరు సెలవులో వెళ్లినట్లు తెలిపారు. మిగతా సిబ్బంది విధులకు హాజరు కాకపోవడంపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గృహ నిర్మాణాలు వేగవంతంచేయాలి

ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న డిఎస్ఒ వంశీకృష్ణారెడ్డి

బత్తలపల్లి : మండలంలో జరుగుతున్న ఇంటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని డిఎస్ఒ వంశీకృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. ఆయన శుక్రవారం మండల కేంద్రంలోని జగనన్న లేఅవుట్‌లో ఇంటి నిర్మాణాలను పరిశీలించి హౌసింగ్ ఏఈ రాజశేఖర్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. తహశీల్దార్ కార్యాలయ సమీపంలోని జగనన్న లేఅవుట్లో 325 మందికి ఇంటి పట్టాలు ఇవ్వగా 47 మంది గృహ నిర్మాణాలు పూర్తి చేసుకున్నారని, 12 రూఫ్ లెవల్‌లో ఉన్నాయని, 194 బేస్‌మెంట్, 72 వాటికి పునాదులు తీసుకున్నట్లు ఏఇ వివరించారు. నిర్మాణాలు వేగంగా జరగకపోవడం పట్ల డిఎస్ఒ అసంతృప్తి వ్యక్తం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కాలనీలో వీధిలైట్ల సమస్య ఉందని లబ్ధిదారులు తెలుపగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఎంపిడిఒ శ్రీదేవి, హౌసింగ్ ఏఈ రాజశేఖర్, ట్రాన్స్‌కో ఏఈ శివయ్య, సీఎస్ఒ శారద, వీఆర్ఎ రవికాంత్‌రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తాం

కదిరి అర్బన్ : కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు శాయశక్తులా కృషి చేస్తామని అసెంబ్లీ కోఆర్డినేటర్ పిఎస్ అహ్మద్‌హుసేన్ తెలిపారు. తనను అసెంబ్లీ కోఆర్డినేట్ కమిటీ సభ్యుడిగా నియమించినట్లు శుక్రవారం ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని కదిరి పట్టణం మరియు రూరల్, నల్లచెరువు, తనకల్లు, నంబూల పూలకుంట , తలుపుల మండలాల్లో కాంగ్రెస్ పార్టీ పెద్దలను, నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు.

టిడిపి మినీ మేనిఫెస్టోతో వైసిపిలో వణుకు

మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

మహానాడులో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోతో వైసిపిలో వణకు మొదలైందని, పూర్తి మేనిఫెస్టో ప్రకటిస్తే ఆపార్టీకి అభ్యర్థులు కూడా లేకుండా పోతారని మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి ఎద్దేవా చేశారు. శుక్రవారం స్థానిక ఉన్నం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి భవిష్యత్ భరోసాలో భాగంగా మహాశక్తి, యువగళం, అన్నదాత, ఇంటింటికీ, తాగునీరు, బీసీలకు రక్షణ చట్టం, పూర్‌టురిచ్‌లపై గ్రామాల్లో ఇంటింటా విస్తృత ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు చౌళం మల్లికార్జున, కరణం రామ్మోహన్, ఉన్నం మారుతి, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతురాయచౌదరి

రోడ్డుకు అడ్డంగా ముళ్ల కంచె..

తొలగించిన వాహనదారులు

రొళ్ల : మండల పరిధిలోని హనుమంతనపల్లి బైలాంజనేయస్వామి ఆలయ సమీపంలో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రోడ్డుకు అడ్డంగా ఇనుప కంచె కోసం ఉపయోగించే ముళ్ల తంతిని వేశారు. దీంతో ఆ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అయితే రాత్రి 9 గంటల సమయంలో కొందరు ఆ తంతిని తొలగించారు. ఈ మార్గంలో రాత్రివేళ ఒంటరిగా వెళ్లే వాహనాదారులను దోపిడీ చేయడానికి ఈ ఆకత్యానికి పాల్పడి ఉంటారని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేశారు. వారం రోజుల నుంచి ఇలానే చేస్తున్నట్లు పలువురు పేర్కొన్నారు. ఈ విషయమై ఎస్ఐ వెంకటరమణను వివరణ కోరగా వాహనదారులను భయభ్రాంతులకు గురిచేయడానికి దుండగులు ఇలా చేసి ఉంటారని, అలాంటి వారిపై ప్రత్యేక నిఘా ఉంచి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కాంగ్రెస్‌పార్టీ అసెంబ్లీ కోఆర్డినేటర్‌గా బాలకృష్ణయాదవ్

కదిరి అర్బన్ : కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ కోఆర్డినేట్ కమిటీ సభ్యుడిగా తనను నియమించినట్లు శుక్రవారం నచ్చు బాలకృష్ణ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కదిరి అసెంబ్లీ కోఆర్డినేట్ కమిటీ సభ్యుడిగా నియామకం చేసిన ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. కదిరి పట్టణంతో పాటు రూరల్, నల్లచెరువు, తనకల్లు, నంబూలపూల కుంట, తలుపుల మండలాల్లోని పార్టీ పెద్దలు, నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసు కుని పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.